# వనదుర్గా సాధన

వసంత ఋతువులో వచ్చే చైత్ర మాసంలో ప్రకృతి చిగురించి,అమ్మవారు వనదుర్గ రూపంలో ప్రకృతిలో సాక్షాత్కరిస్తుంది. ఎక్కడ చూసినా, వేప చిగుళ్లు, మామిడి పిందెలు, పక్షుల కిలకిలారావాలు.... ఇలా అనేక విధాలుగా, ప్రకృతి అంతా తానై అమ్మవారు విహరిస్తూ ఉంటారు. ఈ వసంత ఋతువులో వచ్చే వసంత నవరాత్రులు అనగా చైత్ర శుద్ధ పాడ్యమి నుండి చైత్ర శుద్ధ నవమి వరకు, వనదుర్గ మంత్రంతో అమ్మవారిని ఉపాసన చేస్తే చాలా మంచిది.

వనదుర్గా అమ్మవారు అఖండ ఐశ్వర్య సంపద ఇవ్వడమే కాకుండా, శత్రు బాధ నుండి విశేష రక్షణ కల్పిస్తుంది.

ఏ మంత్రానికైనా పురశ్చరణ చేస్తే మంత్ర అధిష్ఠాన దేవత అనుగ్రహం కలుగుతుంది. అదెలాగ అంటే,

నిత్య పూజ చేస్తూ, దానితో పాటు ఒక లక్ష జపము, దానిలో దశాంశము అనగా 10 వేల ఆహుతులతో హోమము, దానిలో దశాంశము అనగా 1000 తర్పణాలు, దానిలో దశాంశము అనగా 100 మార్జనములు, దానిలో దశాంశము అనగా 10మంది సద్ధర్మ పరాయణులకు భోజన వితరణ చేయాలి.  ఈ పద్ధతులు దిగువ వివరించబడ్డాయి.

1. **నిత్యపూజ**

   **నిత్యపూజా విధానము కొరకు లింకు సందర్శించవచ్చును.**

2. **జపము (1 లక్ష)**

   **ఓం హ్రీం దుం ఉత్తిష్ఠ పురుషి కిం స్వపిషి భయంమే సముపస్థితమ్**

యదిశక్యం అశక్యం వా తన్మే భగవతి శమయ శమయ స్వాహా దుం హ్రీం ఓం

అను మంత్రమును ప్రతి రోజు  1000 సార్లకు తక్కువ లేకుండా జపం చేయాలి. వీలు కానప్పుడు కనీసం 108 సార్లు చేయాలి. పురశ్చరణ సంకల్పించినప్పుడు కొన్ని నిర్దుష్టమైన రోజులలో లక్ష జపం పూర్తి కావాలని సంకల్పించి, దానికి తగినట్లు రోజు వారీ జపం చేయవలెను.

3. హోమము (10 వేల ఆహుతులు)

ఓం హ్రీం దుం ఉత్తిష్ట పురుషి కిం స్వపిషి భయంమే సముపస్థితమ్

యదిశక్యం అశక్యం వా తన్మే భగవతి శమయ శమయ స్వాహా దుం హ్రీం ఓం స్వాహా

అన్న మంత్రముతో  ఆజ్యము, హవిస్సు, వనమూలికలు, సౌభాగ్య ద్రవ్యములైనటువంటి మల్లె పూవులు, జీలకర్ర, పాలు, పెరుగు, తాటి బెల్లము, పసుపు, కుంకుమ, గంధము లను ఆహుతులుగా సమర్పిస్తూ, శ్రీ వనదుర్గా హోమము కూడా చేసుకొనవచ్చును.

పురశ్చరణ హోమానికి 10వేల ఆహుతులతో హోమం చేయాలి(లక్ష జపంలో దశాంశం)

హోమవిధి కొరకు లింకు సందర్శించవచ్చును.

4. తర్పణములు (1000 తర్పణములు)

ఓం హ్రీం దుం ఉత్తిష్ట పురుషి కిం స్వపిషి భయంమే సముపస్థితమ్

యదిశక్యం అశక్యం వా తన్మే భగవతి శమయ శమయ స్వాహా దుం హ్రీం ఓం

తర్పయామి నమః

అన్న మంత్రముతో పంచామృతములతో 108 సార్లు పసుపుతో చేసిన గౌరీదేవికి తర్పణాలు సమర్పించుకొనవచ్చును. పురశ్చరణకు దానికి తగిన సంఖ్యలో తర్పణములు చేయవలెను.

5. మార్జనము (100 మార్జనములు)

ఓం హ్రీం దుం ఉత్తిష్ట పురుషి కిం స్వపిషి భయంమే సముపస్థితమ్

యదిశక్యం అశక్యం వా తన్మే భగవతి శమయ శమయ స్వాహా దుం హ్రీం ఓం

అనే మంత్రము చదువుతూ, పంచామృతాలతో కానీ, సుగంధ జలాలతో కానీ, 108 సార్లు స్వశిరస్సునందు ప్రోక్షణ గానీ, అమ్మవారి విగ్రహానికి అభిషేకం గానీ చేయడమే మార్జనము.

6. బ్రాహ్మణ భోజనము ( 10 మంది సద్ధర్మ పరాయణులకు)

వీలున్నంతవరకు స్వయంగా వండిన పదార్థాలను 10 మంది సద్ధర్మ పరాయణులకు స్వయంగా వడ్డించి, వారికి యథాశక్తి శుశ్రూష చేయడమే బ్రాహ్మణ భోజనము.

దీనితో పురశ్చరణ పూర్తి అవుతుంది.